క్లుప్తంగా

వాహనదారులు ట్రాఫిక్‌రూల్స్ పాటించాలి

మాదాపూర్: వర్షం కారణంగా ట్రాఫిక్ ఇబ్బందులు ఏర్పడుతున్నాయని మాదాపూర్ ట్రాఫిక్ డీసీపీ హర్షవర్ధన్ తెలిపారు. మాదాపూర్‌లోని సైబర్‌టవర్స్ తదితర ప్రాంతాలలో ట్రాఫిక్ నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలను సిబ్బందికి వివరించారు. ఐటీ ప్రాంతం కావడంతో విధుల నిమిత్తం కార్యాలయాలకు చేరుకునే క్రమంలో అందరూ ఒక్కసారిగా రావడం వల్ల ట్రాఫిక్ సమస్య తలెత్తుతుందన్నారు. వాహనదారులు ట్రాఫిక్‌రూల్స్‌ని పాటించాలని, సిబ్బందికి సహకరించాలని కోరారు. ఈ పర్యటనలో మాదాపూర్ ట్రాఫిక్ ఏసీపీ రణవీర్‌రెడ్డి, మాదాపూర్ ట్రాఫిక్ సీఐ నర్సయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

ఈవెంట్ ఎక్స్‌లెన్స్‌అవార్డులు

మాదాపూర్: దేశం నలుమూలల నుంచి వచ్చిన అత్యుత్తమ ఈవెంట్ ప్రొఫెషనల్స్‌కి టీసీఈఐ ఈవెంట్ ఎక్స్‌లెన్స్ అవార్డులను అందజేశారు. మాదాపూర్‌లోని హెచ్‌ఐసీసీలో నిర్వహిస్తున్న టీసీఈఐ ఎస్‌డబ్ల్యూపీసీ గ్లోబల్ 2023 కార్యక్రమంలో మంగళవారం అవార్డులను అందజేశారు. టీసీఈఐ ప్రెసిడెంట్ బలరామ్, జనరల్ సెక్రటరీ రవి అవార్డులను అందజేశారు. టీసీఈఐ మాజీ ప్రధాన కార్యదర్శి దివంగత డా.నీరజ్ కేఎస్ ఠాకూర్‌కు జీవితకాల సాఫల్య పురస్కారం,ప్రతిష్టాత్మక కోహినూర్ అవార్డును గ్రీన్‌కో గ్రూప్, ఫార్ములా ఈవరల్డ్ చాంపియన్‌షిప్ రేస్, హైదరాబాద్ ప్రమోటర్లు ఈ అవార్డులను గెలుచుకున్నారు. జేడ్‌ఆఫ్ హైదరాబాద్ అవార్డును గ్లామరైజర్స్ కు చెందిన అసిమ్‌వర్మకు అందజేశారు. పర్ల్ ఆ ఫ్ హైదరాబాద్ కేటగిరిలో 52మందికి, జెమ్ ఆఫ్ అవార్డు కేటగిరిలో 43మందికి అందజేశారు.

27న నిధి ఆప్‌కే నిఖత్

పటాన్‌చెరు టౌన్: భవిష్యనిధి సంస్థ ద్వారా ప్రతినెల సమస్యల పరిష్కారానికి, ఫిర్యాదుల్లో భాగంగా ఈనెల 27న నిధి ఆప్ కే నిఖత్‌ను నిర్వహించనున్నట్లు ప్రాంతీయ కమిషనర్ విశాల్ అగ్రవాల్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మూడు కేంద్రాల్లో మూడు శిబిరాలను ఉదయం 9.30 గంటల నుంచి 5.45 గంటల వరకు నిర్వహిస్తామన్నారు. రంగారెడ్డి జిల్లాకు సంబంధించి అశోక్‌నగర్ హోండా షోరూమ్, సంగారెడ్డి జిల్లాకు సంబంధించి జహీరాబాద్ అల్లిపూర్ మెథోడిస్ట్ రూరల్ హైస్కూల్, మెదక్ జిల్లాలో నర్సాపూర్ మున్సిపల్ కార్యాలయంలో శిబిరాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. భవిష్యనిధి సమస్యలు ఉన్నవారు పైన పేర్కొన్న మూడు కేంద్రాల్లో తమ సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు.

ఓటరుగా నమోదు చేసుకోవాలి

పటాన్‌చెరు టౌన్: అర్హులైన వారు ఓటర్లుగా నమోదు చేసుకోవాలని పటాన్‌చెరు డిప్యూటీ తహశీల్దార్ బొమ్మ రాములు పిలుపునిచ్చారు. నూతన ఓటర్ల నమోదుపై గీతం విశ్వవిద్యాలయంలో మంగళవారం అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి రాములు మాట్లాడుతూ... జిల్లాలో నూతన ఓటరు నమోదు శాతం ఆశించిన దానికంటే తక్కువగా ఉందన్నారు. దానిపై అవగాహన కల్పించేందుకు గాను 18 ఏళ్లు నిండిన వారితో ముఖాముఖి నిర్వహిస్తున్నట్టు చెప్పారు. అలాగే ఇప్పటికే ఓటరుగా నమోదు చేసుకున్నవారు ఏవైనా మార్పు చేర్పులు చేసుకునే వెసులుబాటును కూడా కలిప్తున్నామన్నారు.జనవరి 1, 2023కు 18 సంవత్సరాలు నిండిన వారంతా ఫారం-6ను నింపి నూతన ఓటరుగా నమోదు చేసుకోవాలని, మార్పులు లేదా సవరణ (చిరునామా మార్పు) కోసం ఫారం-8 నింపాలని, ఇతర వివరాల కోసం 1950 టోల్ నంబర్ కు ఉదయం 10.30 నుంచి సాయంత్రం ఐదు గంటలలోపు సంప్రదించవచ్చన్నారు.

విద్యార్థులకు బస్‌పాస్‌ల పంపిణీ

రాయదుర్గం: ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద విద్యార్థులకు చేయూత అందించడమే కొమిరిశెట్టి ఫౌండేషన్ లక్ష్యమని గచ్చిబౌలి మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా పేర్కొన్నారు. మంగళవారం గచ్చిబౌలి డివిజన్‌లోని రాయదుర్గంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఖాజాగూడలోని జిల్లా పరిషత్ పాఠశాల, నానక్‌రాంగూడలోని ప్రభుత్వ పాఠశాలలో ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక నాయకుడు నరేష్‌సింగ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు బస్‌పాస్‌లను అందించారు. పాఠశాల హెచ్‌ఎంలు తాజ్‌బాబు, వెంకట్‌రాంరెడ్డి, హెడ్ మాస్టర్ శ్యామల, పీఆర్‌టీయూ నాయకులు గాలి నరహరి, ఉపాధ్యాయులు పావని, నాయకులు భాస్కర్, నరేష్‌సింగ్, నరేష్, రమేష్‌గౌడ్, ఆర్టీసీ ఉద్యోగులు యుగంధర్, కే బాబురావు పాల్గొన్నారు.

నేడు రూ.1.10 కోట్ల పనులకు శంకుస్థాపనలు

రాయదుర్గం: గచ్చిబౌలి డివిజన్‌లో బుధవారం రూ.1.10 కోట్లతో చేపట్టే అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడం జరుగుతుందని గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి పేర్కొన్నారు. ఉదయం 11 గంటలకు గౌలిదొడ్డిలో రూ.23 లక్షలతో చేపట్టే భూగర్భ డ్రైనేజీ పైప్‌లైన్ పనులకు, రూ.87.50 లక్షలతో టెలికామ్‌నగర్, ప్రశాంతిహిల్స్‌కాలనీ, నానక్‌రాంగూడలో చేపట్టే భూగర్భడ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేయడం జరుగుతుందని ఆయన వివరించారు.

చెరువులో మురుగు కలవకుండా
చర్యలు తీసుకోవాలి

- రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యుడు జానకీరామరాజు
- చెరువులను, కుంటలను సందర్శించిన బీజేపీ నేతలు


అంబీర్ చెరువును పరిశీలిస్తున్న రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జానకీరామరాజు తదితరులు

భాగ్యనగర్‌కాలనీ: ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలను దృష్టిలో ఉంచుకొని హైదర్‌నగర్ బీజేపీ నాయకులు మంగళవారం చెరువులు, కుంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జానకీరామరాజు మాట్లాడుతూ.. హైదర్‌నగర్‌లోని అంబీర్‌చెరువు నిండుకుండను తలపిస్తోందన్నారు. చెరువు సుందరీకరణ పనులు మధ్యలోనే వదిలివేయటంతో మురుగు చెరువులో కలుస్తోందన్నారు. ఇరిగేషన్ అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని అంబీర్ చెరువులో మురుగునీరు ప్రవహించకుండా అడ్డుకట్ట వేయాలని కోరారు. వాకింగ్ ట్రాక్‌పై ఏర్పాటు చేసిన సిమెంట్ బల్లలు మందుబాబులకు అడ్డాగా మారిందని పోలీసులు ఇక్కడ పెట్రోలింగ్ నిర్వహించాలన్నారు. ముంపు ప్రాంతాల్లో ప్రజల నుంచి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు బయటకు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు నవీన్‌గౌడ్, నాయకులు వెలగ శ్రీనివాస్, వేణుగోపాల్ యాదవ్, కృష్ణంరాజు, శేషయ్య, నాగిరెడ్డి, బాలాజీ, కృష్ణ, ప్రసాద్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్త వైద్యానికి రూ.2లక్షల ఆర్థికసాయం


బీజేపీ కార్యకర్త విజయ్‌ను పరామర్శిస్తున్న రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యుడు వడ్డేపల్లి రాజేశ్వరరావు

కూకట్‌పల్లి: కూకట్‌పల్లి ప్రశాంత్‌నగర్‌లో రోడ్డు ప్రమాదంలో గాయపడిన బీజేపీ కార్యకర్త విజయ్ కుమార్ ఓమిని ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యుడు వడ్డేపల్లి రాజేశ్వరరావు మంగళవారం అతడిని పరామర్శించారు. విజయ్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. కుడి కాలి మూడు వేళ్లు తెగిపోవటంతో వెంటనే శస్త్ర చికిత్స చేయాలని వైద్యులు ఆయనకు తెలిపారు. వైద్య ఖర్చులు భరించలేని అతడి పరిస్థితిని చూసి రూ.2లక్షల ఆర్థికసాయాన్ని వడ్డేపల్లి రాజేశ్వరరావు అందజేశారు. విజయ్‌కు మెరుగైన వైద్యం అందించి త్వరగా కోలుకునేలా చూడాలని వైద్యులను కోరారు. ఈ సాయాన్ని మర్చిపోలేమని విజయ్‌కుమార్ తల్లిదండ్రులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

'గుప్పెడు మనసు' కథా సంపుటి ఆవిష్కరణ

మోతీనగర్: ప్రముఖ రచయిత్రి యలమర్తి అనురాధ రచించిన 'గుప్పెడు మనసు'కథా సంపుటిని మంగళవారం ప్రముఖ వైద్యనిపుణులు డా. వల్లూరిపల్లి సుబ్రహ్మణ్యేశ్వరరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పుస్తక సమీక్షకులు డా. సోమసుందర్‌రావు మాట్లాడుతూ.. మానవత్వం, ఆప్యాయత, ఆనందం, అనుబంధాలు, కుటుంబ సంబంధాలకు ప్రతిబింబంగా గుప్పెడు మనసు కథా సంపుటి అద్దం పట్టిందన్నారు. అనంతరం రచయిత్రి అనురాధను వారు సన్మానించారు. తెలుగు భాషా వికాస సమితి ఆధ్వర్యంలో గుడివాడలోని ఆర్యవైశ్య కల్యాణ మండపంలో జరిగిన కార్యక్రమంలో మోకా మాధవరావు, పీవీ సత్యనారాయణ, వంగ శ్రీనివాస్, డీఆర్‌పీ ప్రసాద్, ఉరిటి రామారావు తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారంలో అధికారులు శ్రద్ధ చూపాలి


సమీక్ష సమావేశంలో అధికారులతో మాట్లాడుతున్న కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్

ఓల్డ్ బోయిన్‌పల్లి: డివిజన్‌లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో అధికారులు శ్రద్ధ చూపాలని కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్ అన్నారు. మంగళవారం తన నివాసంలో వివిధ విభాగాల అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. డివిజన్‌లో రోడ్లు, డ్రైనేజీలు, మంచినీటి సరాఫరా, విద్యుత్ లోవోల్టేజీ వంటి పలు సమస్యలపై అధికారులతో చర్చించారు. సమస్యల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై పలు సూచనాలు చేశారు.

◆ ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. డివిజన్‌లో అవసరమైన ప్రాంతాలలో నూతన విద్యుత్ స్థంబాల ఏర్పాటు చేస్తామన్నారు. మ్యాన్ హోల్స్ కుంగిపోవడం, పొంగిపొర్లకుండా తగిన చర్యలు తీసుకుంటామన్నారు. ట్రాన్స్‌ఫార్మర్ల దగ్గర సెఫ్టీ గ్రీల్స్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. రోడ్లను అక్రమించుకుని నిర్మాణాలు చేపడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. డివిజన్‌లో ఏ సమస్య వచ్చినా తక్షణమే స్పందించి పరిష్కరించాలని అధికారులను కోరారు.

◆ ఈ సమావేశంలో జీహెచ్‌ఎంసీ ఈఈ గోవర్ధన్‌గౌడ్, టౌన్‌ప్లానింగ్ ఏసీపీ సుమతి, మెడికల్ అఫీసర్ డాక్టర్ మమత, డీఈ బాలకృష్ణ, ఏఈ అరవింద్, వాటర్ వర్క్స్ ఏఈ తేజ, సీఓ మైపాల్‌రెడ్డి, ఎలక్ట్రికల్ ఏఈ అఖిల్, సబ్‌ఇన్‌స్పెక్టర్ శివశంకర్, ఏఈ మృదుల, వివిధ విభాగాల సూపర్‌వైజర్లు శ్రీకాంత్, ప్రకాశ్, చైతన్య, స్వామి, సాయిరాం, అరుణ, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పైపులైన్ పనులు ప్రారంభం

మోతీనగర్: అల్లాపూర్ డివిజన్‌లో ఒక వైపు వివిధ పథకాలను ప్రజలకు అందజేయటంతో పాటు పనుల అభివృద్ధి విషయంలో ముందుకు వెళ్తున్నామని కార్పొరేటర్ సబిహాబేగం పేర్కొన్నారు. మంగళవారం సఫ్దర్‌నగర్ సీ-బ్లాక్‌లో తాగునీటి పైపులైన్ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ సలీం, షాహిద్, యోగిరాజు, మహమ్మద్, పర్వీన్ సుల్తానా, తదితరులు పాల్గొన్నారు.

డ్రైనేజీ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి


వీకర్ సెక్షన్‌లో వరదనీటి కాలువను పరిశీలిస్తున్న కార్పొరేటర్ మహేందర్

మోతీనగర్: పీఆర్‌నగర్ వీకర్ సెక్షన్‌లోని రైల్వే ట్రాక్ పక్కన, వరద నీటి కాలువలో పూర్తిగా చెత్త పేరుకుపోయింది. దీంతో వరదనీరు సాఫీగా వెళ్లకుండా నిలిచిపోతోంది. మంగళవారం ఈ విషయం తెలుసుకున్న మూసాపేట కార్పొరేటర్ మహేందర్ పరిశీలించారు. సమస్యను వెంటనే పరిష్కరించాల ఏఈ అనురాగ్, వర్క్ ఇన్‌స్పెక్టర్ సుధాకర్‌ను ఆదేశించారు. నాలాలో చెత్త వేయకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతతో మెలగాలన్నారు. చెత్త వేయటంతో డ్రైనేజీ, వర్షపునీరు సాఫీగా సాగటం లేదన్నారు. దీంతో రోడ్లపై డ్రైనేజీ నీరు ప్రవహించే అవకాశం ఉంటుందని తెలిపారు. వర్షాలు అధికంగా ఉన్న నేపథ్యంలో డివిజన్ ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. వర్షాకాలంలో డ్రైనేజీ సమస్య ఎక్కువగా ఉంటోందని సిబ్బంది ఎప్పటికప్పుడు సమస్యను పరిష్కరించాలని సూచించారు.

ఘనంగా బండమైసమ్మ బోనాలు


అమ్మవారిని దర్శించుకుంటున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు


అమ్మవారిని దర్శించుకుంటున్న ఆలయ కమిటీ సభ్యులు

మూసాపేట: మూసాపేటలోని బండ మైసమ్మ బోనాలు వడ్డెర సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా జరిగాయి. మహిళలు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ శిరీష బాబురావు, మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్‌కుమార్, బాబురావు, డివిజన్ అధ్యక్షుడు ప్రభాకర్‌గౌడ్, అంబటి శ్రీనివాస్, వడ్డెర సంఘం అధ్యక్షుడు బందప్ప, సలహాదారులు నరసింహ, సాయిలు, సత్యయ్య తదితరులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

'మనూ'లో వర్క్‌షాప్

రాయదుర్గం: మనూలో టెస్టింగ్, మూల్యాంకనంపై మంగళవారం వర్క్‌షాప్ నిర్వహించారు. 'మనూ స్కూల్ ఆఫ్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్(ఎస్‌ఈఅండ్‌టి), నేషనల్ టెస్టింగ్ సర్వీస్ ఇండియా(ఎన్‌టీఏస్-1) సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియన్ లాంగ్వేజెస్ (సీఐఐఎల్) సహకారంతో ఈ సదస్సును ప్రారంభించారు. అయిదు రోజుల పాటు కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. వీసీ ప్రొ.ఐనుల్ హసన్ మాట్లాడారు.

రేపు జాతీయస్థాయి సెమినార్

రాయదుర్గం: హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ ఆధ్వర్యంలో ఈనెల 27, 28వ తేదీలలో జాతీయస్థాయి సెమినార్‌ను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. ఉదయం 9.30 గంటలకు హెచ్‌సీయూలోని జాకీర్ హుస్సేన్ లెక్చర్ కాంప్లెక్స్‌లో జరిగే ఈ సెమినార్‌కు వీసీ ప్రొఫెసర్ బీజేరావు అధ్యక్షత వహిస్తారు. కార్యక్రమంలో స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ డీన్ ప్రొఫెసర్ ఆర్‌వి రమణమూర్తి, హెచ్‌సీయూ ప్రొఫెసర్లు కె లక్ష్మినారాయణ, డాక్టర్ తగాడే, మాజీ డీన్ ప్రొ.నర్సింహారెడ్డి పాల్గొంటారు.

'ఎస్కీ'లో నేడు రౌండ్ టేబుల్ సమావేశం

రాయదుర్గం: ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియాలోని ఎన్విరాన్‌మెంట్ మేనేజ్‌మెంట్ డివిజన్ ఆధ్వర్యంలో ఒకరోజు రౌండ్ టేబుల్ సమావేశాన్ని బుధవారం నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినట్లు ఎస్కీ డైరెక్టర్ డాక్టర్ జి రామేశ్వరరావు పేర్కొన్నారు. ఎస్కీ ప్రాంగణంలోని చాణక్య సెమినార్ హాల్‌లో ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు.'ఫ్లడ్ రిస్క్ మిటిగేషన్ అండ్ మేనేజ్‌మెంట్' అనే అంశంపై జరుగుతుందన్నారు.

'మనూ'లో సీయూఈటీ ద్వారానే యూజీ ప్రవేశాలు

రాయదుర్గం: మౌలానా ఆజాద్ జాతీయ ఉర్దూ విశ్వ విద్యాలయంలో 2023-24 అకడమిక్‌కు కామన్ యూనివర్సిటీ ఎంట్రెన్స్ టెస్ట్(సీయూఈటీ)-2023 ద్వారా అండర్ గ్రాడ్యుయేట్ కోర్సులలో అడ్మిషన్లు అందిస్తుందని డైరెక్టరేట్ ఆఫ్ అడ్మిషన్స్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఎం.వనజ తెలిపారు. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్‌టీఏ) ఉమ్మడి ప్రవేశ పరీక్ష నిర్వహించి ఇటీవల ఫలితాలను ప్రకటించింది.నాలుగేళ్ళయూజీ కోర్సులలో ప్రవేశానికి ఎంపికగా 'మనూ' ఎంచుకున్న అభ్యర్థులు ఆగస్టు 5వ తేదీ లోపు నమోదు చేసుకోవాలని కోరారు. అడ్మిషన్ కోసం ఆన్‌లైన్ కౌన్సిలింగ్ ఆగస్టు 9, 10వ తేదీలలో ఉంటుందన్నారు.

'టీ హబ్'లో ఎంఓయూ

రాయదుర్గం: హైదరాబాద్ నాలెడ్జి సిటీలోని టీహబ్‌లో ఈఎస్‌జీ టెక్నాలజీ సొల్యూషన్స్‌ను అందించడానికి రెండు సంస్థలు ఒప్పందం కుదుర్చుకున్నాయి. రాష్ట్ర ఐటీ శాఖ ముఖ్య కార్యదర్శి జయేష్ రంజన్ సమక్షంలో ఎక్విప్ సోషల్ ఇంపాక్ట్ టెక్నాలజీస్ లిమిటెడ్, సెనెకా గ్లోబల్ ఐటీ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థల ప్రతినిధులు ఒప్పందంపై సంతకాలు చేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో జయేష్‌రంజన్ మాట్లాడుతూ జాయింట్ వెంచర్ పట్ల ఆశాభావంను వ్యక్తం చేశారు.

ముస్లింల సమస్యలను పరిష్కరించాలి


ఎమ్మెల్యే అరెకపూడి గాంధీకి వినతిపత్రం అందజేస్తున్న ముస్లింలు

ఆల్విన్‌కాలనీ: ఆల్విన్‌కాలనీ డివిజన్ ఎల్లమ్మబండకు చెందిన ముస్లిం మైనార్టీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు మంగళవారం ఎమ్మెల్యే అరెకపూడి గాంధీని కలిశారు. కాలనీలో పలు సమస్యలతో పాటు ముస్లిం మైనార్టీల సమస్యలపై వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ముస్లింలకు తెలంగాణ ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందన్నారు. సభ్యులు విన్నవించిన సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు ఎంఏ కరీమ్, ప్రధాన కార్యదర్శి షౌకత్ ఆలీ మున్నా, సభ్యులు ఖాజా, ఎంఏ సమద్, ఫిరోజ్, బడే ఖాజా, షేక్ గౌస్, ఎండీ గౌస్, జహీరబాద్ సలీమ్, బీబీ కలీమ్, ఫారుఖ్ తదితరులు పాల్గొన్నారు.

వర్షం.. కష్టం


హెచ్‌పీరోడ్డులోని ఓ ఇంట్లోకి రావడంతో తడిసిపోయిన బియ్యాన్ని ఆరబెడుతున్న మహిళ

మూసాపేట: వరుసగా కురుస్తున్న వర్షాలకు ఫతేనగర్ డివిజన్ పరిధిలోని హెచ్‌పీరోడ్డులో ఉన్న అపార్టుమెంట్ సెల్లార్‌లోకి నీరు చేరుతోంది. సోమవారం రాత్రి కురిసిన వర్షాలకు ఇళ్లలోకి నీరు చేరి బియ్యం, సామగ్రి పూర్తిగా తడిసిపోయాయి. దీంతో ఉదయం బియ్యం ఆరబెట్టుకుంటూ కనిపించారు. అనాలోచితంగా అధికారులు డ్రైనేజీ లైన్ వేయడంతో సుమారు పది ఇళ్లకు శాపంగా మారిందన్నారు. ప్రతి వర్షాకాలం తమ పరిస్థితి ఇంతే అని వాపోతున్నారు. చిన్న వర్షం వచ్చినా ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన విధించాలి


కూకట్‌పల్లి వై జంక్షన్‌లో నిరసన తెలుపుతున్న సీపీఐ, సీపీఎం నాయకులు

కూకట్‌పల్లి: మణిపూర్‌లో శాంతి భద్రతలు కాపాడాలని కూకట్‌పల్లి నియోజకవర్గ వామపక్ష కమిటీల ఆధ్వర్యంలో మంగళవారం వై జంక్షన్‌లో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ, సీపీఎం నాయకులు మాట్లాడుతూ.. మణిపూర్‌ను బీజేపీ రాష్ట్ర ప్రభుత్వం అగ్నిగుండంలా మార్చిందని విమర్శించారు. అక్కడ ప్రజలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. 3 నెలలుగా రెండు తెగల మధ్య ఘర్షణలు జరుగుతున్నా పట్టించుకోకపోవడం దేనికి సంకేతమని ప్రశ్నించారు. వెంటనే మణిపూర్‌లో ప్రభుత్వాన్ని రద్దు చేసి రాష్ట్రపతి పాలనను విధించాలని డిమాండ్ చేశారు.

◆ మణిపూర్ రాష్టంలోని అటవీ వనరులు, ఖనిజ సంపదలను ఆదాని, అంబానీలకు కట్టబెట్టేందుకే ఘర్షణలను బీజేపీ రెచ్చగొడుతోందని విమర్శించారు.ఇప్పటికి సుమారు 500మందికి పైగా చనిపోయారని తెలిపారు.గాయాల పాలైన వారు వేలల్లో ఉన్నారని పేర్కొన్నారు.ఘర్షణలతో దేశాన్ని విచ్ఛిన్నం చేస్తున్న కేంద్ర ప్రభుత్వానికి వచ్చే ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెబుతారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బీఎస్ సుదర్శన్, వెంకట్‌రెడ్డి, జి.కృష్ణ, రాజశేఖర్, శంకర్, కృష్ణనాయక్, రాజు, డేవిడ్ పాల్గొన్నారు.

జర్నలిస్టుల సమస్యలపై పోస్టుకార్డు ఆందోళన

- గత ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్

ఆల్విన్‌కాలనీ: జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి చేపట్టిన పోస్ట్‌కార్డు ఆందోళన కార్యక్రమంలో జిల్లాలోని జర్నలిస్టులంతా పాలుపంచుకోవాలని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు గడ్డమీద బాలరాజు కోరారు. టీయూడబ్ల్యూజేయూ సూచనల మేరకు జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను ఏకరువు పెడుతూ ముఖ్యమంత్రికి పోస్ట్‌కార్డు పంపించారు. రాష్ట్ర ఏర్పాటులో కీలక భూమిక పోషించిన జర్నలిస్టులను తెలంగాణ ప్రభుత్వం విస్మరించటం విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు. గత ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ప్రధానంగా జర్నలిస్టులకు ఇల్లు, ఇంటి స్థలాల సమస్యను వెంటనే పరిష్కరించాలన్నారు. అదేవిధంగా జర్నలిస్టుల ఆరోగ్య భద్రత కోసం ఏర్పాటు చేసిన జేహెచ్‌ఎస్‌ను పూర్తి స్థాయిలో అమలయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా జర్నలిస్టులు ఈ రెండు డిమాండ్‌లతో కూడిన పోస్టుకార్డులను పెద్ద సంఖ్యలో ప్రగతి భవన్ పంపారు.

వరదనీరు రోడ్లపై నిల్వకుండా చర్యలు తీసుకోవాలి

- కార్పొరేటర్ నార్నే శ్రీనివాసరావు


ఆలీ తలాబ్ వద్ద కూలిన అపార్టుమెంట్ గోడను పరిశీలిస్తున్న కార్పొరేటర్ నార్నే శ్రీనివాసరావు

భాగ్యనగర్‌కాలనీ: వారం రోజులుగా కురుస్తున్న వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హైదర్‌నగర్ కార్పొరేటర్ నార్నే శ్రీనివాసరావు కోరారు. ఆలీతలాబ్ చెరువు సమీపంలో జానకీరామ టవర్స్ ప్రహరీ కూలిపోవటంతో మంగళవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆలీ తలాబ్ చెరువు నుంచి వెళ్లే నీరు తూము కాలువ పైపులైన్ నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. అపార్టుమెంట్ ప్రహరీని తిరిగి నిర్మించాలని అధికారులకు సూచించారు.

◆ వరద నీరు రోడ్లపై నిలవకుండా అధికారులు ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని కోరారు. కాలనీల్లో ఎలాంటి సమస్య తలెత్తినా తన దృష్టికి తీసుకొస్తే పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో వర్కు ఇన్‌స్పెక్టర్ మహదేవ్, డివిజన్ నాయకులు పోతుల రాజేందర్, జానకీరామ అపార్టుమెంట్ వాసులు హరి సురేష్‌బాబు, కోటేశ్వరరావు, శ్రీనివాస్, వెంకటకృష్ణ, భరద్వాజ, ఆదినారాయణ, కిరణ్, మూర్తి, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయిస్తా


రోడ్డు లేని ప్రాంతాన్ని పరిశీలిస్తున్న కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్

ఆల్విన్‌కాలనీ: ఆల్విన్‌కాలనీ ఫేజ్-2లోని నాలా పక్కని వీధిలో రోడ్డు లేక ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. త్వరలో నిధులు మంజూరు చేయించి నిర్మాణ పనులు ప్రారంభించేలా చూస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు సమ్మారెడ్డి, భాస్కర్, సైమాన్‌రెడ్డి, పోశెట్టిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నాలా శ్లాబ్ పనులు త్వరగా పూర్తి చేయాలి


స్నేహపురికాలనీలో నాలా శ్లాబ్ పనులను పరిశీలిస్తున్న తూము శ్రావణ్‌కుమార్

మోతీనగర్: మూసాపేట డివిజన్ స్నేహపురి కాలనీలో జరుగుతున్న నాలా శ్లాబ్ నిర్మాణ పనులను మూసాపేట మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్‌కుమార్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కొన్ని రోజులుగా నాలా శ్లాబ్ పనులు నెమ్మదిగా సాగుతున్నాయని అన్నారు. వెంటనే పనుల్లో వేగం పెంచాలని అధికారులను కోరారు. స్థానికులకు ఇబ్బంది లేకుండా చూడాలని సూచించారు. నెలరోజుల్లో స్నేహపురికాలనీలో నాలా శ్లాబ్ పూర్తి చేస్తామని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిల్ సీహెచ్ సత్యనారాయణ, డివిజన్ అధ్యక్షుడు అంబటి శ్రీనివాస్, కాలనీ అధ్యక్షుడు వినోద్‌యాదవ్, వెంకటేశ్వర్‌రెడ్డి, రమేష్, ఏఈలు రంజిత్, అనురాత్ తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE, MEDCHAL-MALKAJGIRI DISTRICT, AT KUKATPALLY
S.O.P.No. 3 of 2023

Between:

1. Dr.Malarkodi Gunabushanam, W/o. Late Gunabushanam Nasi, Aged about 72 years, Occ: Retired Employee, Presently residing at 14 Beachside Common, Westport, CT 06880, USA.
2. Dr. Vikraman Gunabushanam, S/o. Late Gunabushanam Nasi, Aged about 47 years, Occ: Doctor, Presently Residing at 7067, Bennington Woods Drive, Pittsburgh, PA 15237, USA.
3. Dr.Gowthaman Gunabushanam, S/o. Late Gunabushanam Nasi, Aged about 43 years, Occ: Doctor, Presently Residing at 14 Beachside Common, Westport, CT 06880, USA, All the above petitioners are local residents of H.No.4-189, Ferozguda, Bowenpally Post, Hyderabad.

..Petitioners

AND

1. The Manager, Axis Bank, Balanagar, Hyderabad.
2. All Concerned. ...Respondents

NOTICE

The above named petitioners herein have filed the above S.O.P. No.3 of 2023 for grant of Succession Certificate under section 372 of Indian Succession Act for an amount of Rs. 1,24,141,70.24 Paisa transfer standing in the name of the deceased Late N.Gunabushanam to be effected by the 1 to 3 petitioners, 1st respondent. The said S.O.P. No.3 of 2023 stands posted on 09-08-2023 at 10:30 AM. If anybody has got objection for grant of the above relief in favour of the above said petitioners, they may file their objections before the undersigned on the said date. Otherwise the matter will be heard and decided as per the rules.

By direction of the Hon'ble Senior Civil Judge, Medchal-Malkajgiri District, At Kukatpally.

Sd/- Smt. **NASEEM ARA,**
Advocate for Petitioners
Office at: Flat No.504, 5th Floor, Modern Residency Apartments, Besides Muslim Maternity Hospital, Hyderabad.